ఆదివారం , ఆగష్టు 10, 2025

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

# ఇస్నాపూర్ కృష్ణవేణి పాఠశాలలో
# రక్షా బంధన్ వేడుకలు..





**పటాన్ చేరు, ఆగస్టు9,( పద్మక్రాంతి):**

పటాన్చెరు మండలంలోని ముత్తంగి గ్రామంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్, విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల సిబ్బంది కలిసి శుక్రవారం రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్నా చెల్లెల అనుబంధానికి రాఖీ పండగ ప్రత్యేకంగా నిలుస్తోందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ రాజేష్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంఘ సేవకులైన రామ్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ వైద్యులు డాక్టర్ దయాకర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ ఏ వెంకట్ రెడ్డి కి, విద్యార్థిని విద్యార్థులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఖీ పండగ విశిష్టతను తెలియజేస్తూ,రక్షాబంధన్ అనేది రాఖీ వేడుకలు విద్యార్థులకు శాశ్వత స్నేహాలను ఏర్పరచుకోవడానికి వారి బంధాలను బలోపేతం చేసుకోవడానికి ఒక ప్రత్యేకమైన వేదికను అందిస్తాయి. ఈ వేడుకలు పాఠశాల సమాజంలో ఐక్యత సమగ్రతను పెంపొందిస్తాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ రాజేష్ పాల్గొన్నారు.

## ఘనంగా బోడుప్పల్ పద్మశాలి సంఘం "రాఖీ పౌర్ణమి" వేడుకలు

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న వజ్రేష్ యాదవ్,బుర్ర శంకర్,మసన చెన్నప్ప



**మేడిపల్లి,ఆగస్టు 09,పద్మక్రాంతి:**

బోడుప్పల్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు సాయిని అమృతం అధ్యక్షన రాఖీ పౌర్ణమి సందర్భంగా స్థానిక హనుమాన్ దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం "రక్షా బందన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్,ప్రముఖ హైకోర్టు న్యాయవాది బుర్ర శంకర్,సంఘం అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపిస్తున్న యూనివర్సిటీ ఆచార్య మసన చన్నప్ప పాల్గొని రాఖీ పౌర్ణమి ప్రాముఖ్యతను వివరిస్తూ,సంఘము యొక్క అభివృద్ధికి ఐకమత్యం చాలా ముఖ్యమని,సంఘ సభ్యులందరూ నిబద్ధతతో పని చేస్తూ సంఘ అభివృద్ధికి,సంఘ సభ్యుల సభ్యుల యొక్క ఉన్నతకి ఉపయోగపడాలని వారి సందేశం ఇచ్చారు. అనంతరం సంఘం సభ్యులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ పద్మశాలి సంఘం అధ్యక్షులు వర్గాల వెంకట స్వామి కార్యదర్శి బేతి మధు మోహన్,సంక్షేమ సంఘం అధ్యక్షులు దోర్నల విజయ కుమార్,యువజన సంఘం అధ్యక్షులు నవీన్,ముఖ్య సలహాదారు డా లక్ష్మీ వీరమల్లు, సంఘం సభ్యులు నర్సింగరావు, సమ్మయ్య,సత్యనారాయణ,శ్రీనివాస్,రవి,విష్ణు,ఓం కార్,మల్లేశం,ఉపేందర్ డా రామచంద్ర%శీ%,మధు,యాదగిరి, సదానందం,పరమేశ్,అంజయ్య, కార్యవర్గ సభ్యులు,కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా ఎట్టి లక్ష్మయ్య జన్మదిన వేడుకలు

**పద్మక్రాంతి,ఆగస్టు 09(యాచారం):**



యాచారం ఆంధ్రప్రభ రిపోర్టర్, సీనియర్ జర్నలిస్టు, మాజీ వార్డు సభ్యులు, బడుగు బలహీన వర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఏట్టి లక్ష్మయ్య జన్మదిన వేడుకల సందర్భంగా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ, కార్యాలయంలో ఎమ్మెల్యే రంగారెడ్డి సమక్షంలో మొండి గౌరెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే రంగారెడ్డి మాజీ వార్డు నెంబర్ లక్ష్మయ్యను శాలువాతో సన్మానించి, కేకు కట్ చేసి, ఆశీర్వదించారు. మొండి గౌరెల్లి గ్రామస్తు లకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఆ గ్రామ అభివృద్ధికి అండర్ డ్రై- నేజ్, సీసీ రోడ్ల పనులకు రూ.30 లక్షలు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, ఎంపిటిసి, వార్డు సభ్యులు గెలుపు దిశగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎట్టి లక్ష్మయ్య మాట్లాడుతూ..నా జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే సమక్షంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే రంగారెడ్డి చెప్పిన సూచనలు మేరకు యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్కు నరసింహ, ఇతర సీనియర్ నాయకుల ఆ దేశాల అనుసారం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ,ఎమ్మెల్యేకు మల్ రెడ్డి రంగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొండి గౌరెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుర్రం రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎడెల్లి యాదయ్య, మాజీ వార్డు సభ్యులు ముత్యాల రెడ్డి, సంఘం. రవి, ఎట్టి యాదయ్య, గుర్రం రఘు మా రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా మార్కండేయ స్వామికి పూజలు.

### కులబాంధవులకు జంధ్యాలు పంపిణీ చేసిన సంఘం నాయకులు.

### అల్మాసుగూడ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్వర్యంలో రాఖీ పౌర్ణమి.

**మహేశ్వరం, ఆగస్టు 9,(పద్మక్రాంతి ప్రతినిధి):**



జంధ్యం మార్చేటప్పుడు, పాత జంధ్యాన్ని తీసివేసి, కొత్త జంధ్యాన్ని ధరించేముందు పవిత్రంగా మార్చుకోవాలని అల్మాస్‌గూడ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు గుద్దే కిష్టయ్య, అధ్యక్షుడు పాలాది రాందాస్ లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్వర్యంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పద్మశాలి కుల బంధువులు అంతా ఒకతాటిపైకి వచ్చి నూలుపోగు తో తయారు చేసిన జంధ్యంలకు గాయత్రి పూజ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జంధ్యం ఎల్లప్పుడూ ధరించడం పద్మశాలిలకు ఆనవాయితీగా వస్తుందని ప్రతి కులబాంధవులు తప్పనిసరిగా ధరించుకోవాలని సూచించారు. ఇది తెగిపోయినా లేదా ధరించడానికి వీలు లేకుండా మారినా, వెంటనే మార్చుకోవాలని అన్నారు. ఒకవేళ కొత్తగా ధరించేవారు మంగళ, శనివారాలు కాకుండా, వారంలోని ఏ రోజునైనా జంధ్యాన్ని మార్చుకోవచ్చని తెలిపారు. ఈ పూజలలో అల్మాస్‌గూడ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు గుడ్డేటి కిష్టయ్య, అధ్యక్షుడు పాలాది రాందాస్, ప్రధాన కార్యదర్శి వనం రమేష్, కోశాదికారి మాకం కృష్ణ, కార్య నిర్వహణ అధ్యక్షుడు కుకుడాల యాదగిరి, పద్మశాలి సంక్షేమ సంఘం నాయకులు, కులబాంధవులు పాల్గొన్నారు.

## అనురాగ బంధానికి ప్రతీక రక్షాబంధన్



**పద్మక్రాంతి, ఆగస్టు 9(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):**

అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య అనురాగ బంధానికి ప్రతీక రక్షాబంధన్ అని ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బలవంత్ రెడ్డి అన్నారు. శనివారం అతని నివాసంలో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ..ప్రతి ఇంట్లో రాఖీ పండుగ సంబరాలు..అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో మను శ్రీ రెడ్డి,సాన్వి రెడ్డి, సాత్విక్ రెడ్డి లిటివిష్ రెడ్డి లు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు
### -సీఐ నందీశ్వర్ రెడ్డి



**పద్మక్రాంతి,ఆగస్టు 09 (యాచారం):**

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని యాచారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నందీశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మాల్ చెక్ పోస్ట్ వద్ద నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వాహనాదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురైతే తీవ్రంగా గాయపడటం,ప్రాణాలు కోల్పోవడం లాంటివి జరిగి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని అన్నారు. మీ మీద ఆధారపడే కుటుంబ సభ్యులు రోడ్డున పడే పరిస్థితి వస్తుందన్నారు. వాహనాదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని,డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని,మైనర్లు వాహనాలు నడప రాదని,అతివేగం,త్రిబుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సై ఉయ్యాల మధు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన కల్వకుర్తి ఆర్ డి ఓ.

**పద్మక్రాంతి,ఆగస్టు 9, ( కల్వకుర్తి ప్రతినిధి ):**



హైదరాబాద్ లోని ఎమ్మెల్యే వంశీకృష్ణ స్వగృహంలో కల్వకుర్తి డివిజన్ కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్.డి.ఓ. ఎంపీ జనార్ధన్ రెడ్డి. శనివారం టి. పి. సి.సి ఉపాధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ని మర్యాద పూర్వకంగా కలిసిన అనంతరం కల్వకుర్తి లోఉన్న రెవెన్యూ విషయాలపై చర్చించారు.

## ఆదివాసుల హక్కుల సాధనకై పోరాటానికి సిద్ధం కావాలి

▪ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**పద్మక్రాంతి, ఆగస్టు 9 (యాచారం):**

ఆదివాసుల హక్కుల సాధనకై పోరాటానికి సిద్ధం కావాలి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. శనివారం మంతన్ గౌరెల్లి గ్రామంలో ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరై,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారతదేశంలో ఆదివాసి గిరిజనల పరిస్థితి రోజు రోజుకి దిగజారుతుందని 2022లో ఐక్యరాజ్యసమితిలో ఆందోళన వ్యక్తం చేసిందని అన్నారు. అనేక ఆదివాసి గిరిజన తెగల్లో ఆకలి చావులతో పాటు కోట్లాదిమంది పేదరికంలోకి నెట్టబడ్డారని అన్నారు. రాజ్యాంగంలో ఆదివాసి కల్పించిన హక్కులు చట్టాలు రిజర్వేషన్లు వంటివి క్రమంగా దూరం అవుతున్నాయని వాటిని రక్షించాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. గిరిజనులు తమ హక్కుల సాధనకై ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ డిజి నరసింహారావు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ చందు నాయక్, మండల నాయకులు కే. తావు నాయక్, మౌనిక, కందుల శ్రీరాములు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

### ఎస్.కే జావిద్ ఆధ్వర్యంలో హీరో మహేష్ బాబు

# జన్మదిన వేడుకలు



**పద్మక్రాంతి,ఆగస్టు 9, కీసర :**

సినీ హీరో మహేష్ బాబు 50వ జన్మదిన వేడుకలు ఎస్.కె జావిద్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. రాంపల్లి చౌరస్తాలోని ఓల్డ్ ఏజ్ హెూం లో మహేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులకు అన్నదానం చేశారు. ఎస్.కె జావిద్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి మహేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మహేష్ బాబు ప్రతి సినిమాలో సమాజానికి ఉపయోగపడే మంచి సందేశం ఉంటుందని అన్నారు. ఆయన జన్మదిన సందర్భంగా సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని ఎస్ కే. జావీద్ తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి కిరణ్, చారి, అనిల్, ఫణి, సలీం, రాజశేఖర్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎంపీ



**పద్మక్రాంతి, ఆగస్టు 9, కీసర :**

మేడ్చల్ పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ ఈటెల రాజేందర్ నాగారం మున్సిపాలిటీకి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని లబ్ధిదారులకు ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

### మిడ్జిల్ మండల బీజేపీ నూతన కమిటీ నియామకం .



**పద్మక్రాంతి,ఆగస్టు 09, మిడ్జిల్:**

బీజేపీ మిడ్జిల్ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా మండల కమిటీ నియమించారు. మండల ప్రధాన కార్యదర్శులుగా వాసుదేవ్, జి. శేఖర్, ఓర్సు నరేష్, కార్యదర్శు లుగా వట్టెం భీమయ్య, రామకృష్ణ, బూసమోని దేవేందర్,జర్పుల విష్ణు నాయక్, కోశాధికారిగా భీమయ్య,కార్యవర్గ సభ్యులుగా దొడ్డ లాలు, భరత శేఖర్, బుర్ర రామకృష్ణ, చందన, ఉప్పన మోని గణేష్, చందు నాయక్, నాగేష్ లను నియమించామని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి, మాజీ మండల అధ్యక్షుడు నరేందర్, ఎస్సీ మోర్చావ్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, బీజేవైఎం మండల అధ్యక్షుడు అంజి, వెంకటయ్య, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ శ్రీ చైతన్య భారతి హై స్కూల్లో రక్షా బంధన్ వేడుకలు.





**పద్మక్రాంతి, ఆగస్టు 9, మిడ్జిల్ :**

మండల కేంద్రంలో శ్రీ చైతన్య భారతి హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల సిబ్బంది కలిసి శుక్రవారం రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్నా చెల్లెల అనుబంధానికి రాఖీ పండగ ప్రత్యేకంగా నిలుస్తోందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడు పాల్గొన్నారు. శ్రీ ఆకాష్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ వై. రాజేందర్ రెడ్డికి వారి సోదరి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రతి ఇంట్లో రాఖీ పండుగ సంబరాలు...

**పద్మక్రాంతి, ఆగస్టు 9 (కల్వకుర్తి ప్రతినిధి):**

రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు.అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహెూత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహెూన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు.ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త య్ఞపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు .రాఖీపౌర్ణమి రోజు మహిళలు వారి సోదరుల ఇంటికి వెళ్తారు.ముందుగా తమ సోదరుడికి కుంకుమ బొట్టు పెట్టాలి.అలాగే కొందరు గంధం పెట్టిన తర్వాత కుంకుమ కూడా పెట్టవచ్చు.కుంకుమ బొట్టు పెట్టిన తర్వాత తలపై అక్షింతలు వేయడం ఆనవాయితి.రాఖీ కట్టే ముందు యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేన త్వామభి బద్నామి రక్ష మాచల మాచల" అనే శ్లోకాన్ని చదివి రాఖీ కడతారు.రాఖీ కట్టిన తర్వాత తమ సోదరుడిని ఆశీర్వదీస్తూ అక్షింతలు వేయాలి.రాఖీ కట్టిన తర్వాత సోదరీ హారతి ఇస్తారు.అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటారు.

# వై జంక్షన్ అండర్‌పాస్ వద్ద అవస్థలు..





- కొత్తూరు మున్సిపాలిటీలో వర్షం నీటితో నిండిపోయిన అండర్ పాస్.
- రాఖీ పండగ వల్ల ట్రాఫిక్ వల్ల నిలిచిన వాహనాలు.

**కొత్తూరు, ఆగస్ట్ 9 (పద్మక్రాంతి ప్రతినిధి ):**

మునిసిపాలిటీలోని జాతీయ రహదారిపై నిర్మించిన అండర్ పాస్ మూడు రోజులుగా కురిసిన వర్షానికి నీటితో నిండిపోయింది. హైదరాబాద్ నుండి షాద్ నగర్ వైపు వెళ్లాలంటే అండర్ పాస్ దాటి వెళ్లాల్సి ఉంది. ప్రస్తుతం నీళ్లు నిండిపోవడంతో వాహనాల రాకపోకలకు ఎన్నో ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రస్తుతం శనివారం రోజు రాఖి పండుగ కావడంతో వాహనాల రద్దీ పెరగడంతో కొత్తూరు మున్సిపాలిటీలో రహదారులన్నీ ట్రాఫిక్ జామ్ అయిపోయింది. రహదారి నిర్మాణ సంస్థ జీఎమ్మార్ డ్రైనేజీ నిర్మించినా నీరు వెళ్లేలా చేయకపోవడంతో నీరంతా అండర్‌పాస్ వంతెన కింద, వంతెనకు ఇరువైపులా గల సర్వీస్ రోడ్లపైన నిలుస్తోంది. దీంతో ఈ అండర్‌పాస్ వంతెన కింద నుంచి షాద్ నగర్ పట్టణానికి వెళ్లే ద్విచక్ర వాహనాలు, కారు లు, ఆటో రిక్షాలు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# వికలాంగులు, చేయుత పెన్షన్ దారుల పెన్షన్ వెంటనే పెంచాలి

- ఆగస్ట్ 16న వికలాంగుల,చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభ విజయవంతం చేయండి
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ



**పద్మక్రాంతి ఆగస్టు 09 (చేవేళ్ల, ప్రతినిధి):**

వికలాంగులు, చేయుత పెన్షన్ దారుల పెన్షన్ వెంటనే పెంచాలని డిమాండ్ చేస్తూ ఆగస్ట్ 16న వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో జరగనున్న వికలాంగుల,చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభ విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ పిలుపునిచ్చారు.వి హెచ్ పి ఎస్,ఎమ్మార్పీఎస్ పరిగి నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా ఇంచార్జి (రాష్ట్ర కార్యదర్శి) గట్టగల్ల ప్రశాంత్ మాదిగ హాజరై ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు 6వేలు, వృద్ధులకు, వితంతువులకు, చేయూత పెన్షన్ దారులకు 4వేలు పెన్షన్ వెంటనే పెంచాలనీ డిమాండ్ చేశారు.ఆగస్ట్ 16న పరిగి నియోజకవర్గం వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణమాదిగ హాజరవుతున్నానన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, చేయూత పెన్షన్ దారులంతా అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు పరిగి మండల ఇంచార్జి గుట్టకింది రవి కుమార్ మాదిగ, పూడూరు మండల ఇంచార్జి చిడిగిద్ద కిష్టన్న మాదిగ, వి హెచ్ పి ఎస్ పరిగి మండల ఇంచార్జి సుమంగుర్తి ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఆర్ అంజి మాదిగ, ఎమ్మార్పీఎస్ పరిగి మండల సీనియర్ నాయకులు లాజర్ మాదిగ, శంకర్, రమేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయం మంజూరుతో

# జడ్చర్ల విద్యారంగంలో స్వర్ణయుగం.

- రూ.150 కోట్ల ఇంటిగ్రేటెడ్ స్కూల్, ట్రిపుల్ ఐటీతో జడ్చర్లకు విద్యకు బలోపేతం.
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కృషి ఫలితమే ఎడ్యుకేషన్ హబ్.
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి కాంగ్రెస్ నేతల కితాబు

**పద్మక్రాంతి, ఆగస్టు 9, మిడ్జిల్ :**

రూ. 150 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మహబూబ్‌నగర్, జడ్చర్ల మధ్య ట్రిపుల్ ఐటీ కళాశాల మంజూరు కావడం విద్యారంగ అభివృద్ధికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పెద్దపీట వేశారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.మిడ్జిల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ సహకారంతో జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు చేయించారన్నారు. జడ్చర్ల నియోజకవర్గాన్ని విద్యా ప్రగతిపథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కృషి ప్రశంసనీయం అన్నారు. రాబోయే రోజుల్లో విద్యా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు బరిగెల వెంకటయ్య, ఏం. బాల్ రెడ్డి, ఎండి గౌస్, మల్లికార్జున్ రెడ్డి, గడ్డల. విజయ్ కుమార్, సాయిలు, నరేందర్ రెడ్డి, ఎండి. ఉస్మాన్, ఎండి జహంగీర్, శీను నాయక్, రమేష్ పర్వతాలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



